విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ
24న రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 24వ తేదీన సిపిఎం, సిపిఐ నేతృత్వంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం ఎస్టీయు కార్యాలయంలో ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వాడ గంగరాజు, నాగరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా నిర్వహిస్తున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు

అధికారుల సమీక్షలో కలెక్టర్ షన్మోహన్

సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో త్వరలో జరిగే సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో పలు శాఖల జిల్లా అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన త్వరలో జిల్లాలో ఉన్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. హెలిప్యాడ్, పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సీఎం పర్యటనకు కేటాయిస్తున్న అధికారిక బందాలు తమ విధులను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, డీఆర్ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీసీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పిఆర్‌ఎస్‌ఈ చంద్ర శేఖర్‌రెడ్డి, ఎస్ఈ ట్రాన్స్‌కో కష్టారెడ్డి, డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా పీడీలు తులసి, రాధమ్మ, గంగాభవానీ, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధకశాఖల అధికారులు మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, సిపిఓ, డిపిఓ ఉమాదేవి, లక్ష్మి, ఆర్‌డిఓలు రేణుకా, సుజన, శివయ్య, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నీటి గుంటలో పడి చిన్నారులు మృతి

ఒకే కుటుంబంలోని అక్కా.. తమ్ముడు..

ప్రభుత్వ పాఠశాలలో భద్రతా చర్యలు గాలికి

మృతి చెందిన పూర్ణి, మదన్

ప్రజాశక్తి- యాదమరి:

నాన్న ఒక్కసారి లేరా... అమ్మను చూడరా... అంటూ ఆ తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందిన పిల్లలను ఒడిలో పెట్టుకుని వెక్కివెక్కి ఏడుస్తుండడంతో గ్రామం మొత్తం విషాదఛాయలు అలుముకుంది. ప్రతి ఒక్కరి కంట కన్నీరు..

మండలంలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆరునెలల క్రితం నాడు- నేడు పనులు చేపట్టేందుకు తీసిన గోతులు పూడ్చకుండా అలాగే వదిలేశారు. పాఠశాల ఆవరణంలోనే గ్రామ సచివాలయం కూడా ఉంది. పాఠశాల ఆవరణంలో భవన నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్లు భద్రతా చర్యలు చేపట్టాల్సి ఉంది. చిన్నపిల్లలు, విద్యార్థులు ఆ ప్రదేశాల్లో సంచరించకుండా పూర్తిస్థాయిలో కంచె ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ రకంగా సంబంధిత విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. పాఠశాల ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఆవరణంలోనే పాఠశాల విద్యార్థులు సంచరిస్తున్న విద్యార్థుల భద్రతను గాలికి వదిలేశారు. పాఠశాల అధికారుల నిర్లక్ష్యం, ముందు జాగ్రత్తచర్యలు లేని కారణంగా ఇద్దరు చిన్నారులు మృతికి కారణమైంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తెల్లరాళ్లపల్లి గ్రామంలోని సతీష్ కుమార్ వెల్డింగ్ పనులు చేసుకుంటూ, హేమావతి పాడిఆవును మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. రెండో కూతురు పూర్ణి అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి, కుమారుడు మదన్ రెండో తరగతి చదువుతున్నారు. గురువారం సాయంత్రం తెల్లరాళ్లపల్లి గ్రామంలో వర్షం అధికంగా పడడంతో పాఠశాల ఆవరణం పూర్తిగా వర్షపునీటితో నిండిపోయింది. పూర్ణి (7), మదన్ (5) వర్షపు నీటిలో ఆడుకునేందుకు వెళ్లి గుంత ఉన్న ప్రదేశం తెలియక ప్రమాదవశాత్తు జారిపోయి నీటిలో పడిపోయారు. పిల్లలు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఇద్దరు గ్రామంలో వెతికారు. పాఠశాల ఆవరణంలో వెళ్లి చూడగా ఇద్దరు పిల్లలు నీళ్లలో మునిగిపోయి ఉండటాన్ని గుర్తించి వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు మృతి చెందడంతో గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది.

పోలవరం నిర్వాసితుల
మహా పాదయాత్రకు సంఘీభావం తెలపండి

పోరుకేక పోస్టర్ విడుదల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రారంభమైందని జిల్లా ప్రజానీకం కూడా సంఘీభావం తెలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం చిత్తూరులో పోరుకేక పోస్టర్ విడుదల చేసి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20వతేదీ నుంచి పాదయాత్ర ప్రారంభమై ముంపు గ్రామాల్లో పర్యటిస్తోంది. పోలవరం నిర్మాణం కంటే ముందే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిగా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇచ్చిన పునరావాస కాలనీలు కూడా మునుగుతున్నాయంటే ప్రభుత్వాలు వారిని ఎంత మోసం చేస్తున్నాయో అర్థమవుతుందని విమర్శించారు. రైతులకు, ఆదివాసీలకు న్యాయం జరిగేందుకు వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. విభజన హామీల్లో ప్రధానమైన హక్కు పోలవరం పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వమే అని స్పష్టం ఉన్నప్పటికీ ఇప్పుడు చేతులెత్తేసిన పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి మోసాన్ని ఎండగట్టడానికి సిపిఎం చేపట్టిన మహాపాదయాత్రకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి మద్దతు ఇస్తున్నారన్నారు. అక్కడ నిర్వాసితులను ఆదుకునేందుకు పాదయాత్ర జయప్రదం అయ్యేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సహకారం అందించాలని అందులో భాగంగా చిత్తూరు జిల్లా ప్రజలు కూడా నిర్వాసితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పోలవరం నిర్వాసితుల అండగా నిలవాలని వారికి సంఘీభావంగా 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లాలో కూడా ఆర్థికంగాను, వస్తు రూపంలో సహాయం అందించి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాలోని పార్టీ యంత్రాంగం మొత్తం ప్రజలను కలిసి సహాయం అందించాలని కోరారు. పార్టీశ్రేణులు పిలుపునిచ్చారు. నాయకులు కె.సురేంద్రన్, పి.చైతన్య, బాలసుబ్రమణ్యం, దాము పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు

వెంటనే డీఎస్సీ నిర్వహించాలి: యుటిఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న సోమశేఖర్ నాయుడు

ప్రజాశక్తి- పలమనేరు: జిల్లాలో అన్ని క్యాడర్లు కలిపి దాదాపు 1500 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం కోసం ప్రభుత్వం వెంటనే డిఎస్‌సి నిర్వహించాలని జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్.సోమశేఖర్ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి కష్ణమూర్తి అధ్యక్షతన యుటిఎఫ్ పలమనేరు డివిజన్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న బోధనేతర పనులు తొలగించాలని, జీవో నెంబర్.117ను రద్దు చేయాలి. అలాగే సిపిఎస్ రద్దు చేసి, దాని స్థానంలో జిపిఎస్‌కు బదులుగా ఓపిఎస్ (పాతపెన్షన్ విధానం) విధానాన్ని అమలు చేయాలని అన్నారు. అనంతరం యుటిఎఫ్ పలమనేరు మండల శాఖ ఎన్నికలును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా బషీర్‌అహ్మద్, అధ్యక్షులు ఎస్.వేమచంద్ర రెడ్డి, సహాధ్యక్షులు జి.మంజులా రాణి, సహాధ్యక్షులు హరికష్ణ, ప్రధాన కార్యదర్శిగా రవీంద్ర, కోశాధికారి దేవిప్రియ, మండల కార్యదర్శులుగా సుబ్రమణ్యం, భాస్కర్, సోఫియా, శేఖర్, నిరూపను ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా పుష్పవతి, ఇందిర్, రమేష్ బాబు, ఉమాపతి నాయుడు, సహదేవయ్య సిపిఎస్ కన్వీనర్‌గా తేజస్వి, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు ఎన్నికయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ప్రకాష్, డివిజన్ కన్వీనర్ దయానంద, జిల్లా కోశాధికారి ప్రసన్న కుమార్, డివిజన్ నాయకులు సుబ్రమణ్యం, రామ్మోహన్, గురుమూర్తి పాపయ్య, నాగభూషణం, పురుషోత్తం, మురళీకష్ణ గురునాథం, గుణశేఖర్‌రెడ్డి, కోదండ రెడ్డి, శ్రీనాథ్ బాబు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష అద్భుతమైన కార్యక్రమం

మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి: జగనన్న సురక్ష ఎంతో అద్భుతమైన కార్యక్రమని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు, గహసారధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ కారణంచేత అర్హులకు ఆగకూడదు పార్టీకు, కులమతాలకు సంబంధం లేకుండా అర్హత ఉన్నవారికి పథకాలు, కావలసిన సర్టిఫికేట్లు అందాలన్న జగనన్న ఆశయంలోంచి పుట్టిందే జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, గహసారధులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, సర్టిఫికేట్‌లకు సంబందించి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కావలసిన పత్రాలను అప్పుడే సేకరించి వాటిని సచివాలయాల్లో పొందుపరచి టోకన్లు అందజేస్తారన్నారు. ఇంటివద్దకే పరిపాలన తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరిండంతో పాటు, ఇంటివద్దకే పెన్షన్, లబ్దిదారుల ఖాతాలకే ప్రభుత్వ సాయం అంటూ ఎలాంటి అవకతవకలు లేకుండా పరిపాలన చేపడుతున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. పథకాల అమలులో తెలియకుండా ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే దాన్ని సరిచేసుకోవడానికే జగనన్న సురక్ష అన్నారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, వార్డు సచివాలయ కన్వీనర్లు, గ్రామకార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధి టీఆర్ కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు 49 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, షార్ప్‌నర్‌లను దాత బాలమురుగన్ స్టోన్ క్రషర్స్ ప్రొప్రైటర్ రాధాకష్ణ శోభారాణి వితరణగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత, స్కూల్ కమిటీ చైర్మన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడే జగనన్న సురక్ష ప్రారంభం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంఈఓలు, హౌసింగ్‌కి సంబంధించి డీఈలు, ఏఈలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపథకాల సమస్యలపై క్షేత్రస్థాయిలో పూర్తిగా తెలుసుకునేందుకు ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు నియోజకవర్గానికి నోడల్ అధికారులను నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అన్ని సచివాలయాలు రైతు భరోసా కేంద్రాల్లో జగనన్న సురక్షకు సంబంధించి లైవ్‌స్ట్రీమింగ్ ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొనాలని సూచించారు. నాడు-నేడు పనులకు సంబంధించి తాను క్షేత్రస్థాయిలో పర్యటించిన పాఠశాలలో పనుల నిర్వహణ అసంతృప్తికి గురిచేసిందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు- నేడు కార్యక్రమం నిర్వహణ పై అధికారులు అలసత్వం వీడి పనులు పూర్తి పై శ్రద్ధ పెట్టాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణ పురోగతికి సంబంధించి జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లో కొన్ని లేఔట్లలో నిర్మాణాలు చేపట్టేందుకు అన్ని వసతులు ఉన్నప్పటికీ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టని పక్షంలో వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లో సోక్‌పిట్ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గుర్తించి చేస్తున్న పనుల్లో సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతికి చర్యలు తీసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి పని దినాలను పెంచడంలో వెనుకబడిన మండలాలు పురోగతి చూపాలని తెలిపారు. కార్యక్రమంలో జెసి పి.శ్రీనివాసులు, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, పిఆర్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, శంకర్‌బాబు, డిఆర్డిఏ, డ్వామా, మెప్మా పీడీలు తులసి, గంగ భవాని, రాధమ్మ, సిపిఓ, డిపిఓ ఉమాదేవి, లక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, డిఎల్‌డిఓ రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలి : సిపిఎం

ప్రజాశక్తి- పలమనేరు: పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని లేకుంటే మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా నాయకులు గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నియోజకవర్గ కార్యదర్శి పాకాల సుబ్రహ్మణ్యం, పలమనేరు మండల కార్యదర్శి గుర్రం సుబ్రహ్మణ్యం, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి యశస్విని, మదన్, భవన నిర్మాణ నాయకులు లక్ష్మయ్య నరసింహులు పాల్గొని మాట్లాడారు. విద్యుత్ ఛార్జీలు పెంచడం, సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅఫ్ ఛార్జీలు అంటూ ప్రజలపై భారం మోపడం దారుణమన్నారు. విద్యుత్ భారాలపై సిపిఎం ఇంటింటికీ తిరిగి ప్రజలను చైతన్య పరుస్తోందని తెలిపారు. విద్యుత్ సంస్కరణలతో కార్పొరేట్ కంపెనీలు బాగుపడ్డాయి తప్ప విద్యుత్ రంగం నాశనమైందని ఫలితంగా ప్రజలపై తీవ్రమైన భారాలు పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే మరో విద్యుత్ పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ బిల్లులతో కరెంట్ షాక్ కరపత్రాలు విడుదల చేశారు.

- కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

జిల్లాలో కంటైనర్ డిపో ఏర్పాటుపై సమీక్ష

కంటైనర్ డిపో ఏర్పాటుపై చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా నుండి ఎగుమతి అయ్యే ఉత్పత్తుల నిమిత్తం కంటైనర్ డిపో ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో కంటైనర్ డిపో ఏర్పాటుపై డిపి వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులు, గ్రానైట్ కంపెనీలకు సంబంధింత అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉత్పత్తులను విదేశాలకు పంపడంలో భాగంగా సరుకు రవాణా పంపిణీ విధానానికి ఎక్కువ ఖర్చు అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఇన్లాండ్ కంటైనర్ డిపో ఏర్పాటు ద్వారా మ్యాంగో పల్ప్, గ్రానైట్‌ను చెన్నై నుండి కాకుండా నేరుగా విదేశాలకు పంపేందుకు కషి చేస్తున్నామన్నారు. దీంతో జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండడం, జిల్లాలో జాతీయ రహదారులు అభివద్ధి చెంది ఉండడం ఇలా జిల్లాలో కంటైనర్ ఏర్పాటుకు చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. ఈసమావేశంలో భాగంగా డిపి వరల్డ్ సంస్థవారు 72 దేశాలలో చేస్తున్న వ్యాపార కార్యకలాపాలు, ఇండియాలో 5 పోర్టులలో చేస్తున్న ఎగుమతుల వివరాలను పవర్‌పాయింట్ ప్రెసెంటషన్ ద్వారా చెన్నైకి చెందిన డిపి వరల్డ్ ప్రతినిధులు రాజేశ్వరి, శివమ్ వివరించారు. జిల్లా నుండి మామిడి సీజన్‌లో మామిడి, సాధారణంగా టమోటా, పౌల్ట్రీ ఉత్పత్తులు ఎగుమతులు ఉన్నాయని ప్రాసెసింగ్ యూనిట్‌ల యజమానులు తెలుపగా గ్రానైట్ బ్లాక్స్, వేస్టేజ్‌ను ఇటలీ, కరోషియా, పోలాండ్, వియత్నాం, థాయ్‌లాండ్ దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నదని గ్రానైట్ యజమానులు తెలిపారు. సమావేశంలో ట్రైనీకలెక్టర్ వై.మేఘ స్వరూప్,జిల్లా ఉద్యాన వన శాఖాధికారి మధుసూదన్ రెడ్డి, ప్రాసెసింగ్ యూనిట్ యజమానులు గోవర్ధన్ బాబీ, బాబురెడ్డి, శివకుమార్, షమీర్, ట్రాసిన్ గ్రూప్ ప్రతినిధులు సాయికష్ణ, రాజశేఖర్, గ్రానైట్ ఎక్స్పోర్ట్ యజమానులు, వినోద్, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణబిల్లుకు చట్టబద్ధత కల్పించాలని వర్గీకరణను బిజెపి నిర్లక్ష్యం చేస్తోందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందకష్ణ మాదిగ అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మందకష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని గతంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదన చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందని గుర్తుచేశారు. వర్గీకరణ చేసి పెద్ద మాదిగ అనిపించుకుంటానని చెప్పిన మాటను చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. తెలుగుదేశం, వైఎస్‌ఆర్సిపి, బిజెపిలకు వర్గీకరణ విషయంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. వర్గీకరణకు అందరూ సహకరించాలి లేనిపక్షంలో జాతయస్థాయిలో దేశవ్యాప్తంగా వర్గీకరణ కోరుకునే వారందరినీ ఒక తాటిపైకి తీసుకురానున్నట్లు తెలిపారు. జూలై 3న హైదరాబాదులో జరగనున్న జాతీయస్థాయి మహాసభలో మాదిగలు, అనుబంధసంఘాల నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

వారంలో పనులు పూర్తి కావాలి: కమిషనర్

సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని గాంధీవిగ్రహ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులు వారంలో పూర్తి చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కమిషనర్ గాంధీ విగ్రహ కూడలి, ఎన్టీఆర్ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించారు. పచ్చదనం పెంచే చర్యల్లో భాగంగా గాంధీ విగ్రహకూడలి ఉద్యానవనం చుట్టూ ఏర్పాటు చేస్తున్న మొక్కలను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన ఉన్నందున పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన డివైడర్లకు పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ కూడలిలో చేపడుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విజయ డెయిరీ ప్రాంగణాన్ని పరిశీలించారు. కట్టమంచి చెరువుకట్టపై సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈ వెంకట ప్రసాద్, డీఈ రమణ, ఏఈలు శ్రీలత, రవీంద్ర పాల్గొన్నారు.

రీసర్వే లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రీసర్వే కార్యక్రమంను క్రమపద్ధతిలో నిర్ణయించిన గడువు లోపల పూర్తిచేయాలని, అసైన్మెంట్ భూముల గుర్తింపు, దళిత వాడలకు స్మశానాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని సిసిఎల్‌ఏ కార్యదర్శులు సిద్ధార్థ జైన్, ప్రభాకరరెడ్డిలు అన్నారు. గురువారం మధ్యాహ్నం సీసీఎల్‌ఏ కార్యదర్శులు సిద్ధార్థజైన్, ఇంతియాజ్ అహ్మద్, ప్రభాకర్‌రెడ్డిలు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంను రాజధాని నుంచి నిర్వహించారు. ఈసందర్భంగా కార్యదర్శి సిద్ధార్థజైన్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన మేరకు రెండువేల గ్రామాలకు సంబంధించి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రక్రియ పెండింగ్ ఉంచకూడదని ఈ కార్యక్రమాలను అత్యంత పకడ్బందీగా నిర్వహించి భూహక్కు పత్రాలను యజమానులకు అందించి సర్వే రాళ్లు నాటే కార్యక్రమాన్ని నిర్ణయించిన మేరకు పూర్తి చేయాలని అన్నారు. ఇంకా అవగాహన చేసుకుని ప్రజలకు మరింత అవగాహన కల్పించి ప్రజలు ఈకార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనేటట్లు చూడాలని అన్నారు. సర్వే కార్యక్రమానికి నిర్వహించిన 15 పారామీటర్లను తప్పనిసరిగా అమలు చేయాలని ఎక్కడ ఏ తప్పు చేసినా సంబంధిత సిబ్బంది ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందని అన్నారు. సీసీఎల్‌ఏ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్, దళితవాడలకు స్మశాన భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత రీసర్వే కార్యక్రమం ముగించిన 130గ్రామాలకు సంబంధించి రీసర్వే ప్రక్రియ ముగిసిందని, ఇందులో 27గ్రామాలకు సంబంధించి సర్వేరాళ్లు నాటే ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. 3082 మందికి 3536 ఎకరాల భూమిని అసైన్మెంట్ పట్టాల కోసం ఎంపిక చేయడం ఈ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. శ్మశాన వాటికలకు సంబంధించి ప్రక్రియ పూర్తిచేయడం జరిగిందని వివరించారు. చిత్తూరు నుంచి జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, ఎస్‌డిసి ఫర్వీన్, ఆర్డీవోలు సజన, శివయ్యలు పాల్గొన్నారు.

సచివాలయ ఇంజినీర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలని గురువారం సచివాలయ ఇంజనీర్ల అసోసియేషన్ నాయకులు జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇంజనీర్ల సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎంఈవోలకు సన్మానం

ఎంఈఓ ప్రసాద్‌ను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి ఎంఈఓ-2గా నియమితులైన ప్రసాద్, ప్రస్తుతం పనిచేస్తున్న ఎంఈఓ రుక్మిణి, యాదమరి యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు. గురువారం ఎంఈఓలను కార్యాలయంలో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యూటీఎఫ్ అధ్యక్షులు శేఖర్, ప్రధానకార్యదర్శి సురేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలానికి ఎంఈఓ-2గా బాధ్యతలు చేపట్టిన దామోదరంని ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు ఘనంగా సన్మానించారు. గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో-2 దామోదరంకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్, మహర్షి విద్యామందిర్ కరస్పాండెంట్ వెంకట రమణారెడ్డి, ఎస్వీ స్కూల్ కరస్పాండెంట్ హరి, వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ శైలజ పాల్గొన్నారు.

ఎంఈఓ-1గా శ్రీరాములు

ప్రజాశక్తి-సోమల: సోమల మండల ఎంఈఓ 1గా శ్రీరాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సదుం మండల ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీరాములను జిల్లా విద్యాశాఖ అధికారులు సోమల ఎంఈఓ 1 గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ తనకు ఎంఈఓగా బాధ్యతలు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీరాములను పలువురు ఉపాధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శివరత్నమ్మ, సోమల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో రేషన్ డీలర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ లక్ష్మీనారాయణను రేషన్‌షాపు డీలర్లు ఘనంగా సన్మానించారు. జులై 23వ తేదీన విజయవాడలో జరిగే భారీ బహిరంగసభకు ప్రతి డీలర్ రావాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్.ప్రవీణ్ కుమార్, మండలాధ్యక్షులు తోయజాక్షి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో శ్రీహరిపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- విజయపురం: భారతీయ రిజర్వు బ్యాంకు వారు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత క్విజ్‌పోటీలలో శ్రీహరిపురం ఉన్నత పాఠశాలకు చెందిన శ్రావణి, యమునాలు ప్రతిభ కనబరిచారు. వీరికి రూ.3వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను బహుకరించారు. గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ పేరెంట్స్ కమిటీ సభ్యులు విజేతలైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, సునీత, వెంకమరాజు, వెంకటేశు, విజయ్ కుమార్, విజయవర్మ, రాధాకుమారి, లక్ష్మీపతి పాల్గొన్నారు.

మంత్రి ఆదేశాలతో నీటిసమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్ పరిధిలోని పద్మావతి నగర్‌తో గురువారం తాగునీటి పైపులైన్ల పనులను మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఇటీవల పద్మావతినగర్‌లో మంత్రి ఆర్కేరోజా గడప గడపకు కార్యక్రమం నిర్వహించిన సమయంలో స్థానిక ప్రజలు నీటిసమస్యను ఆమె దష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె వెంటనే అధికారులతో పైప్‌లైన్ వేసే పనులపై చర్చించి వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పైప్‌లైన్ వేయాలని ఆదేశించారు. పరిపాలనాపరమైన పనులు నిధుల మంజూరు యుద్ధప్రాతిపధిక పూర్తికావడంతో పైప్‌లైన్ పూడిక పనులు ప్రారంభమయ్యాయి. అడిగిన వెంటనే సమస్య పరిష్కారం కావడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ నరేష్ బాబు, ఏఈలు రమేష్, నవీన్ పాల్గొన్నారు.

ఆయుర్వేద విజ్ఞానమే మానవుని ఆరోగ్యం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో పుర ప్రజల ఆరోగ్య నిమిత్తం గురువారం నుంచి నెలరోజుల పాటు ఆయుర్వేదంలో చెప్పబడి నటువంటి " స్వస్థ వత్తము " అను అంశంపై ఆరోగ్య జీవన విధానం గురించి కార్యక్రమం ప్రారంభ సమావేశం వేద విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డా.మురళీకష్ణ హాజరయ్యారు. ఉప కులపతులు మాట్లాడుతూ మానవుడు బాహ్య సౌందర్యానికి ఇచ్చిన ప్రాధాన్యత అంతః కరణములకు ఇవ్వడం లేదని అన్నారు. డా.మురళీకృష్ణ మాట్లాడుతూ మానవుని శరీరంలోని ప్రతి అవయవం చాలా విలువైందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.వి రాధేశ్యమ్, కోఆర్డినేటర్ డాక్టర్ చిరంజీవి, వేదవిభాగ డీన్ డా. ఫనియాజులు, పీఆర్వో డాక్టర్ టి. బ్రహ్మాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నతి రుణాలపై శిక్షణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఉన్నతి రుణాలు సద్వినియోగం కావాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి పేర్కొన్నారు. ఉన్నతి రుణాలపై జిల్లా వ్యాప్తంగా ఒక్క మండలానికి ఒక ఏపీఎం ఇద్దరు సీసీలకు రెండు రోజులపాటు చిత్తూరు డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి చిత్తూరు డిఆర్‌డిఏ పిడి తులసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ఉన్నతి పథకం ద్వారా వడ్డీలోని రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ రుణాలతో ఎస్సీ, ఎస్టీల జీవనస్థితి గతులు మార్చే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది కషి చేయాలన్నారు. ఇందుకోసం సర్ఫ్ కొన్ని మార్గదర్శక సూత్రాలను జారీ చేసిందన్నారు. దీనికి అనుగుణంగా రుణాలను మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరుతోనే సరే పెట్టుకోకుండా ఎస్సీ, ఎస్టీలు ఈ రుణాల ద్వారా ఆర్థిక పురోభివద్ధి సాధించే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. ఇచ్చిన ప్రతిఒక్క రుణం సద్వినియోగం అయ్యే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతి రుణాలతో ఎస్సీ, ఎస్టీలు చిన్నచిన్న వ్యాపారాలు ద్వారా ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రణాళికలు ఉండాలన్నారు. అలాగే రికవరీ శాతాన్ని కూడా పెంచాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉన్నతి ద్వారా తీసుకున్న రుణాలు సక్రంగా రికవరీతోపాటు లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. అప్పుడే ఈ పథకానికి సార్థకత చేకూరుతుందన్నారు. ఈఆర్థిక సంవత్సరానికి గాను ఉన్నతి పథకానికి 15 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈసందర్భంగా ఉన్నతి పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక రుణాల ప్రతిపాదనలు, రుణాల పంపిణీ రికవరీలు, బీమా పథకాలు తదితర అంశాలపై ఏపీఎంలు సీసీలకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏపీఎంలు, సీసీలు తదుపరి మండలాల్లోని సంఘమిత్రులకు ఉన్నతి రుణాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఉన్నతి ఏపీఎం అరుణ, వివిధ మండలాలకు చెందిన ఏపీఎంలు సీసీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ తులసి

రాగి సాగుపై అవగాహన

రాగి పంట సాగుపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి- పలమనేరు: రైతాంగం రాగి పంట సాగుపై శ్రద్ధ పెట్టాలని వ్యవసాయ ఉప సంచాలకులు (భూసంకరక్షణ) హబీబ్ బాషా తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో పలమనేరు డివిజన్‌స్థాయి రైతు భరోసా కేంద్ర సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. ఆర్‌బికే సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలలో రైతులతో రాగి పంటను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాగి పంటకు గిట్టుబాటు ధర కిలో రూ.38 రూపాయలు నిర్ణయించడం జరిగిందని రైతు పండించిన రాగి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. రాగి సాగు ఖర్చులు తక్కువ, దిగుబడి ఆ దాయం చాలా ఎక్కువన్నారు. రైతులు చిరుధాన్యా లసాగుపై శ్రద్ధపెట్టాలని కోరారు. కార్యక్రమంలో పలమనేరు సహాయ వ్యవసాయ సంచాలకులు అన్నపూర్ణ దేవి, మండల వ్యవసాయ అధికారులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి గుజ్జు పరిశ్రమలు సిండికేట్

ఆందోళన వ్యక్తం చేసిన యూనియన్ నేతలు

ప్రజాశక్తి -గంగాధరనెల్లూరు: మామిడి గుజ్జు పరిశ్రమలు, యాజమాన్యాలు సిండికేట్ కావడంతో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని జిల్లా రైతుయూనియన్ అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మామిడి గుజ్జుపరిశ్రమలు యాజమాన్యం సిండికేటుగా మారి ధరలు పతనం చేస్తున్నారని తెలిపారు. ఇదివరకే కలెక్టర్ గుజ్జుపరిశ్రమల యాజమాన్యం, రైతులతో కలిసి ఇదివరకే రెండు, మూడు పర్యాయాలుగా పిలిపించి మామిడి ధరలు కనీసం మద్దతుగా 19 రూపాయలుగా ప్రకటించారని అన్నారు. జిల్లాలోని గుజ్జు పరిశ్రమల యాజమాన్యం కుమ్మక్కై మామిడి ధర రూ.10 నుంచి 12లకు దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా మామిడి కాయలు చాలావరకు ఈదురుగాలికి రాలి నష్టపోయారని, చెట్లలోని మిగిలిన కాయలకు కనీసం మద్దతు ధరగా రూ.25లు కల్పించాలని రైతులు కోరుకుంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈ విషయంగా మామిడి గుజ్జు యాజమాన్యాలతో ధర విషయంగా చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర గ్రీన్‌అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణారెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్ సురేందర్ రెడ్డి, మండల వైస్‌ఎంపీపీ హరిబాబు, సర్పంచులు రవీంద్రారెడ్డి, హరి ప్రసాద్‌రెడ్డి, సుభాషిని శేఖర్, మాజీ సర్పంచ్ నాయనరెడ్డి, నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

చట్టాలపై అవగాహన అవసరం

జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి, జడ్జి కరుణ కుమార్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: చట్టాల పట్ల ప్రజలకు మరింత అవగాహన అవసరమని జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి, జడ్జి కరుణకుమార్ అన్నారు. గంగాధరనెల్లూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన అవగాహన సదస్సులో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు విధులతో పాటు చట్టాల పట్ల అవగాహన ఉంటే నిజజీవితంలో ఎదురయ్యే అనేక పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవచ్చన్నారు. సమాజంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. న్యాయం కోసం కోర్టుకు వెళ్లే వారికి న్యాయవాదులు సైతం ఏర్పాటు చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయవాదని ఏర్పాటు చేస్తుందని అన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని వీటిని ఎదుర్కోవడానికి ఈచట్టాల పట్ల అవగాహన ఉంటే సత్వరమే వాటికి పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఎంపీపీ అనిత, వైస్‌ఎంపీపీ హరిబాబు, ఎంపీడీవో శ్రీదేవి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్, డిటి తులసీరామ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి కరుణ కుమార్

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండు రోజుల పర్యటన విజయవంతం చేయాలని గుడిపల్లి మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రాయన్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మొదటిరోజు శుక్రవారం మండలంలోని బెగ్గిలిపల్లి పంచాయతీ నుంచి మంత్రి పర్యటన ప్రారంభించి సుమారు 12 గ్రామపంచాయతీలో పర్యటించి గ్రామపంచాయతీలోని సమస్యలను తెలుసుకుంటారని, నాయకులు కార్యకర్తలు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. శనివారం మిగిలిన ఎనిమిది గ్రామపంచాయతీలో పర్యటించి, మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం సుమారు 3గంటల ప్రాంతంలో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

గురుమూర్తికి ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి- పలమనేరు: గత 7 సంవత్సరాలుగా కష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పనిచేస్తూ సంబార్‌పూర్ ప్రాథమిక పాఠశాలకి బదిలీపై వెళ్లిన గురుమూర్తిని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. మారుమూల అటవీప్రాంతంలో ఉన్న పాఠశాల పురోభివద్ధికి, పిల్లల విద్యాభివద్ధికి ఎంతో కషిచేశారని కొనియాడారు. పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలు పొందిన హెచ్‌ఎం బదిలీపై నేడు మరో పాఠశాలకు వెళ్లడం బాధాకరంగా ఉందని జెడ్‌పిటిసి మల్లికా రంగనాథం, సముద్రపల్లి సర్పంచ్ తిరుమలేష్ నాయుడు, ఎంపిటిసి వినాయకం అన్నారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ సరస్వతి, ప్రస్తుత హెచ్‌ఎం లత, ఉపాధ్యాయులు శ్రీరాములు, అంగన్వాడీ టీచర్ కవిత, సచివాలయం సిబ్బంది సిఎస్.మురళినాథ్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- రొంపిచెర్ల: కుష్టువ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజా సూచించారు. ఈసందర్భంగా ఆరోగ్య సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిత్తూరు డిపిఎంవో రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి వ్యాపించిన 20ఏళ్ల తర్వాత బయట పడుతుందన్నారు. వ్యాధి లక్షణాలను ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వివరించాలన్నారు. వారికి ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఇస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ దినేష్ కుమార్, మండల ఆరోగ్య వైద్యాధికారి ఎం.రాజేశ్వరి, సిహెచ్‌ఓ కాంతమ్మ, ఎంపిహెచ్‌ఎస్ పంకజ, పిహెచ్‌ఎన్ పార్వతమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

కులధ్రువీకరణ పత్రాల పరిశీలన



ప్రజాశక్తి- పులిచెర్ల: మండలంలోని దిగువ పోకలవారిపల్లి సచివాలయంలో పెరిక బలిజ కులస్తుల ధ్రువీకరణ పత్రాలను గురువారం జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. గత సోమవారం చిత్తూరు కలెక్టరేట్లోని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా పులిచెర్ల మండలంలో పెరిక బలిజ కులస్తులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సంబంధిత కులస్తులు వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పెరిక బలిజ కులస్తుల ధ్రువీకరణ పత్రాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు ఆదేశించారు. దీంతో పులిచెర్ల మండలం దిగువ పోకలవారిపల్లి సచివాలయంకు గురువారం చేరుకున్న బీసీ వెల్ఫేర్ అధికారి బలిజ కులస్తుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. పులిచెర్ల మండలంలో పెరికబలిజ కులస్తులు ఉన్నారని, వారి జీవన విధానం తదితర అంశాలను స్థానిక సర్పంచ్ పోకల ఉమాదేవి, ఎంపీటీసీ సభ్యులు పోకల చంద్ర అధికారులకు వివరించారు. జిల్లా బీసీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, తహశీల్దార్ శేషగిరిరావు, ఆర్‌ఐ దొరస్వామి, వీఆర్వో శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసులు, నాయకులు పోకల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్‌గా కేశవరాజు



ప్రజాశక్తి- కుప్పం: చిత్తూరు జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులుగా శాంతిపురం మండలానికి చెందిన కేశవరాజుకు బాధ్యతలు అప్పగించినట్లు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ తనపై నమ్మకంతో ఈబాధ్యతను అప్పజెప్పడంతో కాంగ్రెస్‌పార్టీకి అహర్నిశలు పనిచేసి పార్టీ బలోపేతానికి పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, రాకేష్ రెడ్డి, డీసీసీ వైస్‌ప్రెసిడెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

మురుగునీటి కాలువలు శుభ్రం

ప్రజాశక్తి- కుప్పం: కుప్పంలో 20వ వార్డు తెలుగుదేశం కౌన్సిలర్ సోమశేఖర్ తన వార్డు పరిధిలోని పారిశుధ్య పనులను సిబ్బందితో దగ్గరుండి చేయించారు. వార్డులో ఉన్న ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి మురుగునీటి కాలువలను శుభ్రం చేయిస్తూ ప్రజల మన్నను పొందుతున్నారు. అలాగే తాగునీటి ఎద్దడి లేకుండా ప్రతిఇంటికీ కుళాయిలు అమరుస్తూ నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూన్నారు.

నవోదయకు 'రెడ్డి జాహ్నవి'

ప్రజాశక్తి- పులిచెర్ల: మండలంలోని 106 రామిరెడ్డిగారిపల్లికి చెందిన రెడ్డి జాహ్నవి నవోదయ పాఠశాలలో 6వతరగతి ప్రవేశానికి అర్హత సాధించింది. విద్యార్థిని రెడ్డి జాహ్నవి 106 రామిరెడ్డిగారిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతూ నవోదయకు అర్హత సాధించడంతో గురువారం పులిచెర్ల ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అభినందించారు.

ప్రతి శుక్రవారం డ్రైడే

ప్రజాశక్తి- యాదమరి: దోమలను అరికట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా వంటి విషజర్వాల నుంచి బయటపడ్డవచ్చు అని యాదమరి సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక పిహెచ్‌సి పరిధిలోని ఆరుమాకులపల్లి గ్రామంలో దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్‌ఓ మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాంతకమైన జ్వరాల భారినుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమలను నివారించవచ్చు అన్నారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, నివాస గహాల చుట్టుపక్కల కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా ఆరోగ్య కార్యకర్త ప్రియ కుమారి, ఆశా కార్యకర్తలు భువనేశ్వరి, రమాదేవి గ్రామస్తులు పాల్గొన్నారు.

బూత్‌లెవెల్ అధికారులతో సమీక్ష



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మండలంలోని బూత్ లెవెల్ అధికారులతో స్థానిక పుత్తూరు తహశీల్దారు కార్యాలయంలో గురువారం తహశీల్దారు పరమేశ్వరస్వామి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2023 నాటికి 18 సంవత్సారాలు పూర్తయిన వారిని ఓటర్ జాబితాలో చేర్చాలని.. జాబితాలో ఉన్న వారి పేర్లను కరెక్షన్‌కు, మరణించిన వారిని తొలగించడానికి, పోలింగ్ కేంద్రం నుంచి వేరొక పోలింగ్ కేంద్రానికి మార్పు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో డీవైఎస్‌వో అంజనాదేవి, ఏఎస్‌వో మునికష్ణయ్య, డీటీ స్వరూప రాణి, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు నిషిధ, ఉత్తమ్ పాల్గొన్నారు.

24న జగన్నాథ రథయాత్ర

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలో ఇస్కాన్ ప్రతినిధులు ఆధ్వర్యంలో నిర్వహించే జగన్నాథ రథయాత్ర సందర్భంగా ముందుగా రథయాత్ర ట్రైల్ రన్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ ట్రైల్ రన్ లో లోటుపాట్లను తెలుసుకొని వాటిని సరిచేసుకొని 24వ తేదీ జరిగే జగన్నాథ రథయాత్ర సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందని ఇస్కాన్ ప్రతినిధి సుఖదేవ తెలిపారు. స్థానిక నారాయణమ్మ పేరంటాలు దేవస్థానం నుండి ట్రైల్ రన్ పట్టణంలోని ప్రధాన మార్గాల మీదుగా సాగింది. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు రాజశేఖర్, రాజా, గిరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగ జాతర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్(వడమాలపేట): వడమాలపేట మండలంలోని కాయం గ్రామంలో అంగరంగ వైభవంగా గంగ జాతర జరుగుతోంది. అమ్మవారికి మహిళలు పొంగళు పెట్టి నైవేద్యం అందించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. అమ్మవారిని ప్రత్యేక పూజలు చేయించారు. నాయకులు ధనుంజయనాయుడు, మాజీ సదాశివ కోన ఆలయ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు, కాయం ప్రజలు పాల్గొన్నారు.

ఆరుగురికి జరిమానా

ఒక రోజు జైలు శిక్ష

ప్రజాశక్తి- సోమల: సదుం మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ ఆరుగురిని పీలేరు స్పెషల్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.6000లు జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్టు సదుం ఎస్సై మారుతి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తనిఖీలలో పట్టుబడితే జరిమానాతో పాటు జైలుశిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE::PUTTUR
O.E.P.No. 15 of 2022
O.S.No. 25 of 2021
Between
K.Somasekhar Naidu
...Petitioner/ Decree Holder
And
The Managing Director,
Natems Sugar (Private Ltd.,)
(Prudential), Hyderabad & another
...Respondent/ Judgement Debtors
RULE 66 NOTICE TO JUDGE-MENT DEBTORS .No.1 & 2
1.The Managing Director, Natems Sugar (Private) Limited (Prudential) having registered office at No.5, Old Mumbai Highway, Green Land colony, P.Janardhan Reddy Nagar, Gachibowli, Hyderabad within the jurisdiction city civil court, Hyderabad.
2. The Authorised signatory, M/S. Natems Sugar (Private) Limited (Prudential), Nindra, Chittoor district and having office at Keelapudi, nagari town, Nagari mandal, Chittoor district.
The decree holder filed above E.P. against you for sale of immovable property, the above E.P. posted for your appearance before this Hon'ble court on:**12.07.2023** in person or through your advocate at about 10.30 am, and file your objection if any otherwise the matter will be decided Exparty.
Date of Hearing: **12.07.2023**
SRI K. MURALI REDDY,
B.Com., M.A., M.B.A., L.L.M.,
ADVOCATES / PUTTUR